# 8

# తలిదండ్రులకు మనం అచ్చియున్న ఏడు రుణాలు

**మూల వాక్యము:** ఎఫెసీయులకు 6:1-4.

ఈ వరుసలో, సాధారణమైన విధానంలో కుటుంబాన్ని గూర్చి మనం చదివాం. భార్య/భర్తల బాంధవ్యాన్ని మనం చర్చించాం. తలిదండ్రులు/బిడ్డల బాంధవ్యాన్ని గూర్చి మాట్లాడుతూ, తలిదండ్రుల బాధ్యతను నొక్కి చెప్పాం. ఈ చివరి పాఠంలో, బిడ్డ యొక్క బాధ్యతలను గూర్చి డీల్ చేస్తాను. "తలిదండ్రులకు మనం అచ్చియున్న ఏడు రుణాలను" మనం చూద్దాం.[1]

వారు తమ తలిదండ్రులకు ఏమియు అచ్చియుండలేదని కొందరంటారు. కొన్ని సంవత్సరాల క్రిందట, ఒక మూవీలో కొంత గౌరవం తనకు వస్తుందని తండ్రి ఎదురు చూస్తాడు. తన తండ్రికి తాను ఏమియు అచ్చియుండలేదని ఎదిగిన కుమారుడు తన తండ్రికి బదులిచ్చాడు: ఈ లోకంలోనికి రావాలని నేను అడుగలేదు, తాను యిక్కడ ఉండడానికి తన తండ్రియే బాధ్యుడైనందున, తండ్రియే తనకు ప్రతిదీ రుణపడియున్నాడని అతడన్నాడు.

బైబిలు దృక్పథం అలా ఏక పక్షమయ్యింది కాదు. తలిదండ్రులు బిడ్డలకు ఎక్కువ రుణపడియున్నారని – అది నొక్కి చెప్పకపోగా వారు లోకంలో ఉండడానికి తలిదండ్రులు బాధ్యులై ఉన్నందున – పిల్లలు తలిదండ్రులకు కొంత రుణపడియున్నట్టు అది నొక్కి చెప్పుతుంది. తలిదండ్రులవలన కాకుంటే, బిడ్డలు సజీవులుగా ఉండగలిగేవారు కారు. జీవమనే వరము ప్రత్యేకమైన వరము.

ఈ విధంగా ఎఫెసీయులకు 6:1-4 అటు తలిదండ్రులను, యిటు బిడ్డలను సవాలు చేస్తుంది:

> పిల్లలారా, ప్రభువునందు మీ తలిదండ్రులకు విధేయులైయుండుడి; ఇది ధర్మమే. నీకు మేలు కలుగునట్లు నీ తండ్రిని తల్లిని సన్మానింపుము, అప్పుడు నీవు భూమిమీద దీర్ఘాయుష్మంతుడవగుదువు, ఇది వాగ్దానముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది. తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి.

పిల్లలకు మాత్రమే బాధ్యతలున్నట్టు కొందరు తలిదండ్రులు జీవిస్తారు. కేవలం తలిదండ్రులకు మాత్రమే బాధ్యతలున్నట్టు కొందరు పిల్లలు జీవిస్తారు. ఆ రెండింటిలో

ఏ స్వభావ లక్షణము కూడ సరియైనది కాదు. తమ పిల్లలను పెంచి తర్ఫీదు చేయడంలో గల తలిదండ్రుల బాధ్యతలను మనం యింతకు ముందుగానే చూచాం. దానికి ప్రతిగా తలిదండ్రులకు మనం ఏమి రుణపడియున్నాము?[2]

## మన అభినందన

దేవుని యొద్దనుండి తొలిగిపోయిన జనులను గూర్చి పౌలు మాట్లాడినప్పుడు, వారు ఎంత భక్తిహీనులయ్యారో సూచించడంలో యిది చేర్చాడు: "... వారు కృతజ్ఞతాస్తుతులైనను చెల్లింపను లేదు ..." (రోమా 1:21).

మనం ఎవరికైనా కృతజ్ఞత కలిగియుండవలసియుంటే, మనం మన తలిదండ్రులకు కృతజ్ఞత కలిగియుండాలి. వారు మనకు జీవమనే వరాన్ని యిచ్చారని నేను యింతకు ముందుగనే ప్రస్తావించాను. వారు మనలను ప్రేమించి మన విషయమైన సమస్త శ్రద్ధను వహించారు.[3]

Penn State University పట్టభద్రుల క్లాసులో Bergen Evans ఒకనాడు ప్రసంగించాడు. గత తరమువారు ఏమి సాధించారో దానిని అభినందించని యౌవనులతో మాట్లాడుతున్నట్టు అతడు గ్రహించాడు – లోకంలో ఉన్న కీడులకు తమ తలిదండ్రులను నిందించిన యువకులు వారు. తన ఉపన్యాసంలో, వారి తలిదండ్రుల బ్రతుకు కాలపరిమాణాన్ని వృద్ధి చేశారు, సగటు పనివేళను తగ్గించి తలసరి ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచారు, వారు కనుగొన్న దానికంటె ఎక్కువ ఆరోగ్యకరమైన లోకాన్ని అందించారు.[4] తమ తండ్రుల తరము అంతకు ముందు తరము చేసిన త్యాగాన్ని గూర్చి మాట్లాడి, తమ పిల్లలకు జీవితం శ్రేష్ఠంగా ఉండాలని ఆ తరాలు ఎలా తీర్మానించాయో అతడు వివరించాడు.

"అత్యంత శ్రేష్ఠమైనదాన్ని వారు మీకు యిచ్చినందున, మీరు అత్యంత ఎత్తరులుగా, ఆరోగ్యవంతులుగా, తెలివి తేటలుగలవారుగా, దేశ నివాసులలో అందంగా కన్పించే వారుగా రూపు దిద్దబడ్డారు" అని అతడు తన శ్రోతలకు తెలిపాడు. వారి తలిదండ్రుల ప్రయాసలను బట్టి, "మీరు తక్కువ గంటలు పని చేస్తారు, ఎక్కువ నేర్చుకుంటారు, ఎక్కువ విశ్రాంతి సమయం కలిగియుంటారు, చాల సుదూర స్థలాలకు పయనిస్తారు, మీ జీవిత లక్ష్యాలను చేరుకొనడానికి ఎక్కువ అవకాశాలు కలిగియున్నారు" అని అతడు వారికి జ్ఞాపకం చేశాడు.

ఈ ఆలోచనలతో అతడు ముగించాడు: "ఆ రెండు తరాలవారు చేసినంత అభివృద్ధి మీ తరమువారు చేయగలిగినట్టయితే, భూమిలో మిగిలిన చెడులనేకాలను మీరు పరిష్కరించగలిగియుంటారు ... అయితే అది అంత సులభమయ్యింది కాదు. వ్యతిరేకపు ఆలోచనవలన గాని, దిగజార్చడంవలన గాని, చిన్నబుచ్చడం వలన గాని మీరు చేయలేరు. శ్రమించడంవలనను, అణకువవలనను మానవ జాతియందు విశ్వాసంవలనను మీరు చేయగలరు."[5]

మన తలిదండ్రులు మనలను పరిపూర్ణమైన లోకంలోనికి పరిచయం చేయలేదు.

ఈ లోకము పాపముతో మలినమైయుంది (ఆదికాండము 3:17, 18). ఏదియెలాగున్నా, నిత్యత్వంకొరకు మనం సిద్ధపడుతుండగా, మొత్తం మీద, ఈ లోకం అంత చెడ్డదేమీ కాదు. మనకు ముందున్న తరములవారికి కొంత కీర్తికి పాత్రమైనదే.

మనోతత్వవేత్తల ప్రకారం, మానవ ప్రాథమిక అవసరతలలో ఒకటి, తమకు విలువ ఉండదని ఫీలవ్వడం. వారు అభినందింపబడే అవసరత కలిగియున్నారు. ఆలాటి తీర్మానంతో బైబిలు వ్యతిరేకించదు.[6] నీవు నీ తలిదండ్రులను అభినందిస్తావా? వారు నీ కొరకు చేసిన దానినంతటిని నీవు అభిమానిస్తావా? వారిని నీవు అభినందిస్తున్నట్టు వారికి తెలుపుతావా?

## మన గౌరవం

మన తలిదండ్రులకు మనం మన మర్యాద రుణపడియున్నాం – వారు అన్నివేళలా రైటైయున్నందుకు కాదు, కాని కేవలం వారు మన తలిదండ్రులైయున్నందుకే. ఆ ప్రాథమిక సత్యం ఎంతో కాలం క్రిందట పది ఆజ్ఞలలోనే నొక్కి చెప్పబడింది: "నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానింపుము" (నిర్గమకాండము 20:12). "సన్మానించుము" అనే పదం గౌరవము దానితో కలిసియుండే దానంతటిలో వెళ్లుతుంది లేవీయకాండము 19:3లో ఆ ఆజ్ఞ తిరిగి చెప్పినప్పుడు, అది యిలా ఉంది: "మీలో ప్రతివాడును తన తల్లికి తన తండ్రికి *భయపడవలెను.*"[7]

విధేయులైన పిల్లలకు ఆశ్చర్యకరమైన మేలు లేక ఉపకారము ఆ ఆజ్ఞలో చేర్చబడింది: "నీవు దీర్ఘాయుష్మంతుడగునట్లు" మీ రోజులు "దీర్ఘమౌతాయి." ఎందుకంటె వారు అవిధేయతకు చంపబడరు (కొంత సేపట్లో మనం చూడబోతున్నట్టు). వారి రోజులు కూడా దీర్ఘమౌతాయి. ఎందుకంటె వారు మంచి అలవాట్లు నేర్చుకుంటారు అవి వారి జీవిత దినాలను పొడిగిస్తాయి. అతి ప్రాముఖ్యమైన సంగతి వారి దినాలు పొడిగించబడతాయి ఎందుకంటె వారు దేవునికి విధేయులైయుంటారు. మరియు దేవుడు వారిని దీవిస్తాడు.

ద్వితీయోపదేశకాండము 5:16లో పిల్లలకు యివ్వబడిన ప్రాథమిక ఆదేశం – తమ తలిదండ్రులను సన్మానించమనేది తిరిగి చెప్పబడింది పెంచబడింది:

> నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవై నీకు క్షేమమగునట్లు నీ దేవుడైన యెహోవా నీ కాజ్ఞాపించినలాగున నీ తండ్రిని నీ తల్లిని సన్మానింపుము.

ఆ సందర్భంలో, ఇది దేవుని యొద్దనుండి వచ్చిన నేరైన ఆజ్ఞయని మోషే నొక్కి చెప్పాడు, ఇవ్వబడిన దీవెన సహితం పెంచబడింది. సాధారణ వాగ్దానమేమంటే "నీకు క్షేమము కలుగునట్లు." జీవితానికి "మేలు కలుగుతుంది" (క్షేమము కలుగుతుంది) – గృహములో గౌరవం (మర్యాద) నేర్చుకున్న బిడ్డ అతడు/ఆమె శ్రేష్ఠమైన స్టూడెంట్, శ్రేష్ఠమైన భార్య/

భర్త, శ్రేష్ఠమైన తల్లి/తండ్రి, మరియు శ్రేష్ఠమైన ఉద్యోగియో లేక ఉద్యోగానికి నియమించుకునేవాడో అవుతారు.

ద్వితీయోపదేశకాండము 27లో, ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలో ప్రవేశించే సందర్భంలో, మోషే నిబంధనను తిరిగి వివరించుతూ ఆదేశాలను యిచ్చినప్పుడు, యిదే ఆజ్ఞ వ్యతిరేకమైన రూపం చేర్చబడింది: "తన తండ్రినైనను తన తల్లినైనను నిర్లక్ష్యము చేయువాడు[8] శాపగ్రస్తుడు ..." (16ఎ వ.).

క్రొత్త నిబంధనలో, ధనవంతుడును అధికారియునైన యౌవనుడు ప్రభువైన యేసునొద్దకు వచ్చి, నిత్యజీవము పొందుటకు తానేమి చేయవలెనో అడిగినప్పుడు, పది ఆజ్ఞలలో ప్రభువు పలు ఆజ్ఞలను రిపీట్ చేస్తూ, "నీ తలిదండ్రులను సన్మానింపుము" అనేదాన్ని చేర్చారు (లూకా 18:20). "అందుకతడు – బాల్యమునుండి వీటన్నిటిని అనుసరించుచునే యున్నానని" చెప్పగలిగాడు (21 వ.).

తలిదండ్రులను సన్మానించడం ఎంత ప్రాథమిక అవసరమంటే క్రీస్తునందు చేయబడిన క్రొత్త నిబంధన యొక్క భాగంగా ఈ ఆజ్ఞ మక్కీకి మక్కీగా దించబడింది: "నీకు మేలు కలుగునట్లు నీ తండ్రిని తల్లిని సన్మానింపుము, అప్పుడు నీవు భూమిమీద దీర్ఘాయుష్మంతుడవగుదువు. ఇది వాగ్దానములతో కూడిన ఆజ్ఞలలో మొదటిది" (ఎఫెసీయులకు 6:2, 3).

మనం మన తలిదండ్రులను సన్మానించేది ఎలాగు?

(1) మనం తలిదండ్రులతో మాట్లాడే విధానంలో గౌరవం కాని (అగౌరవాన్ని కాని) ప్రదర్శిస్తాం. యెషయా 45:10లో అసమానమైన ఒక వచనం కన్పిస్తుంది: " 'నీవు ఏమి కనుచున్నావని' తన తండ్రితో చెప్పువానికి శ్రమ 'నీవు గర్భము ధరించినదేమి' అని స్త్రీతో చెప్పువానికి శ్రమ." "తండ్రితో నీవేమి సాధించావు" అని అన్నవానికి శ్రమ అని KJV అంది. The Living Bible ఇప్పుడే జనించిన శిశువు తలిదండ్రులతో "నన్నెందుకు కన్నారనీ, ఏ సంగతిని సరిగ్గా చేయలేరా?" అని అరచే శిశువుకు శ్రమ. సందర్భంలో రచయిత తనను సృజించిన వానిపట్ల ఒక మనిషికి గల దృక్పథాన్ని తెలుపుతాడు. గ్రాఫికల్‌గా తన తలిదండ్రుల్ని అన్నింటికీ దూషించే ఒక యువకునికి గల అగౌరవాన్ని ఇది తెలుపుతుంది.

పాత నిబంధనలో, తన తండ్రిని తల్లిని శపించినవానిని రాళ్లతో కొట్టి చంపాలి (నిర్గమకాండము 21:17; లేవీయకాండము 20:9; సామెతలు 20:20; సామెతలు 30:11ను కూడ చూడు). నేడు కొన్ని ప్రాంతాల్లో ఆ ఆజ్ఞను అమలులో ఉంచినట్టయితే, జనాభా బహు తక్కువగా తగ్గించబడతారు.

(2) మన తలిదండ్రులను గూర్చి మనం మాట్లాడే విధానంలో మనము గౌరవము (లేక గౌరవము లేమిని) కనుపరచుతాం. తన తండ్రియొక్క దైన్యమైన స్థితిని గూర్చి[9] హాము మాట్లాడినప్పుడు అతడు శపింపబడ్డాడు (ఆదికాండము 9:20–25).

(3) మర్యాద (గౌరవం) లేమిని కనుపరచడానికి మాటలే అక్కరలేదు. మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అది మనకు గౌరవం ఉందో లేదో కనుపరచుతుంది. సామెతలు 30:17 యిలా అంటుంది, "తండ్రిని అపహసించి తల్లి మాట విననొల్లని వాని కన్ను

లోయ కాకులు పీకును పక్షిరాజు పిల్లలు దానిని తినును.” నేను దీన్ని చదివినప్పుడు వయస్సు వస్తున్న బాలుని (teen-ageని) దండించగా వ్యతిరేకతను కనుపరచేది కన్పిస్తుంటుంది – “నేను ఏమన్నాను?” అని అతడన్నాడు – “నీవు ఏమి అన్నది కాదు. అది నీ కండ్లు తిప్పిన విధానమేయని” తండ్రి బదులిచ్చాడు.

పాత నిబంధనలో, ఏ రూపంలోనైనా బిడ్డ తలిదండ్రులను అమర్యాదగా చూడడం అవమానకరం అపకీర్తిని కలిగించినట్టుగా భావించబడుతుంది (సామెతలు 19:26). తల్లినైనను తండ్రినైనను కొట్టువాడు నిశ్చయంగా మరణశిక్షనొందుతాడు (నిర్గమకాండము 21:15). తలిదండ్రుల పట్ల గౌరవం కనుపరచడం – గౌరవం లేకపోవడం – అనే విషయంలో దీర్ఘమైన జాబితాయే తయారుచేయవచ్చు.

ప్రవక్తయైన మీకా కాలంలో కుటుంబ పరిస్థితులు ఎంత (అధ్వాన్నంగా) చెడ్డగా ఉన్నాయో చెప్తూ అతడిలా అన్నాడు, “కుమారుడు తండ్రిని నిర్లక్ష్యపెట్టుచున్నాడు,” “కుమార్తె తల్లిమీదికి ... లేచుచున్న(ది)” (మీకా 7:6). తన తలిదండ్రులకు మనం మర్యాద గౌరవం ఋణపడియున్నాం.

## మన విధేయత

తలిదండ్రులకు విధేయత చూపడం వారిని గౌరవించే సవాలుకు సన్నిహితమైన సంబంధం కలిగియుంది. పిల్లలు తలిదండ్రులకు లోబడడంలో తప్పిపోవడమనేది అంతములేని సమస్యయైయుంటుంది. తన కాలంలో క్షీణ దశను పౌలు వర్ణించినప్పుడు, “... అహంకారులు, దూషకులు, తలిదండ్రులకు అవిధేయులు ...” అనే లక్షణాలను అందులో చేర్చాడు.

కొన్ని సంవత్సరాల క్రిందట, Eleanor Roosevelt[10] తన దిన పత్రిక కాలంలో యిలా రాసింది, “లోకము యొక్క పరిస్థితిని ప్రత్యేకించి మన యువకులను గూర్చి వ్యాకులత చెందే మనలో అనేకులు నేటి సమస్యలు దీర్ఘకాలంగా ఉన్నవేనని గుర్తు చేసికొంటే అది మనలను ప్రోత్సహించవచ్చు.”[11] తరువాత ఆమె ఈ ప్రతిపాదనను కోట్ చేసింది: “ఈ చివరి దినాల్లో మన భూలోకం గుణ సంపద తగ్గిపోతుంది; లంచగొండితనం మరియు దుర్నీతి సాధారణమైపోయాయి; పిల్లలు తమ తలిదండ్రులకు ఏ మాత్రం లోబడేది లేదు; లోకాంతం విదితంగా దగ్గరకు వస్తుంది.”[12] క్రీ.పూ. 2800 ప్రాంతంలో వ్రాయబడిన Assyrian Stone Tabletsనుండి ఈ మాటలు వచ్చాయని ఆమె అప్పుడు బయలుపరచింది.

Mrs. Roosevelt మరొక కొటేషన్ను పంచుకుంది: “పిల్లలు యిప్పుడు విలాసాన్ని ప్రేమిస్తున్నారు; వారికి చెడ్డ నడత అధికారంపట్ల తిరస్కారము కలిగియున్నారు. పిల్లలు యిప్పుడు నియంతలు, తమ యింటి సేవకులు కారు. వారు తమ తలిదండ్రులను వ్యతిరేకిస్తారు. సాహచర్యము ముందు వదరుతారు, బల్లవద్ద రుచిగల భోజనాలను గుట గుట మింగుతారు, వారి ఉపాధ్యాయులను నియంతృత్వం చేస్తారు.”[13] ప్రాచీన గ్రీసు దేశంలో సోక్రటీస్నుండి కోట్ చేయబడి ప్లాటోచే వ్రాయబడ్డాయి.

ఎఫెసీయులకు 6:1 యొక్క ఉపదేశం (సింపుల్) సరళమైనదియు నేరైనదియునై యుంది: "పిల్లలారా, ప్రభువునందు మీ తలిదండ్రులకు విధేయులైయుండుడి; ఇది ధర్మమే." వారు ఎల్లవేళలా రైటు అయినందున మనం మన తలిదండ్రులకు లోబడవలెనా? లేదు. కాని "ఇది ధర్మము." జీవించడానికి సరియైన విధానం లోబడియుండడం. "ప్రభువునందు" అనే ప్రయోగం ప్రభువుతో నీకున్న సంబంధానికి సంబంధించింది, నీవు క్రైస్తవుడవైయుండడానికి సంబంధించింది. నీవు నీ తలిదండ్రులు క్రైస్తవులైయుంటే, అప్పుడు మీ బాంధవ్యం రెండంతలు ప్రత్యేకమైయుంది. ఒకవేళ నీ తలిదండ్రులు కాకపోయినా, నీవు వారికి యింకా లోబడియే ఉండాలి, ఎందుకంటె అది దేవుని చిత్తం. "అది ధర్మమే."

కొలొస్సయులకు 3:20లో పౌలు ఒకటి రెండు ఆలోచనలను చేర్చుతున్నాడు: "పిల్లలారా, అన్ని విషయములలో మీ తలిదండ్రుల మాట వినుడి; ఇది ప్రభువునుబట్టి మెచ్చుకొనదగినది." "అన్ని విషయములలో" అంటే "దేవుని చిత్తానికి నేరుగా వ్యతిరేకం గాని ప్రతి విషయంలో" అని అర్థం. (అపొస్తలుల కార్యములు 5:29 చూడు.) ఇలా చేసిన బిడ్డ దేవునికి యిష్టుడైయుంటాడని పౌలన్నాడు. యేసు దేవుని సొంత కుమారుడు; అయినా, బాలుడుగా, మరియ, యోసేపులకు ఆయన "లోబడియున్నారు" (లూకా 2:51).

చిన్న బిడ్డలను నడిపించే అవసరతను అనేకులు చూస్తారు. బిజీగా ఉండే రహదారులలోనికి పోకుండను, నిప్పుతో చెలగాట ఆడకుండను ఎవరో ఒకరు వారిని కాపాడకుంటే, కొద్దిమంది పిల్లలు ఎవరైనా ఉంటే, పెద్దవారయ్యేవరకు బ్రదికియుంటారు. నవ యువకులు యింకా గైడెన్స్ కావాలని గ్రహించకపోవచ్చు, కాని వారికి అది అవసరమే.

ఒకని తలిదండ్రులకు విధేయులైయుండడమంటే అర్థమేమి? తలిదండ్రులు మాటి మాటికి బతిమాలిన తరువాత బిడ్డ అది చేయాలని అర్థమా? లేదు. నిజమైన విధేయత అంటే, వెంటనే, సంతోషంగా, విన్నపాన్ని ఎదురు చూడకుండగనే బిడ్డ స్పందించడం. దేవుడు కోరేది అదే. ఆలాటి ప్రవర్తన ఏ తల్లి/తండ్రికైనా ఆనందమే.

పిల్లలు తమ తలిదండ్రులకు విధేయులైయుండడంలో దేవుడు కనుపరచే అక్కర – ఒక్కొక్క యింటి మీద అది కనుపరచే ఫలితం మీదనే గాక – సమాజమంతటి మీద కూడ ఏర్పడే ఫలితం మీదను ఆయన అక్కర కలిగియున్నాడు. Edward L. Kast యిలా రాశాడు,

> ఎక్కువ కాలాలవరకు ఆధారపడి తలిదండ్రులకు లోబడియుండడంవలన, వారు నేర్చుకోవలసిన అతి ప్రాముఖ్యమైన విషయాల్లో ఒకదానిని నేర్చుకొంటారు, ఏమంటే – యితర ప్రజలను చివరికి దేవుని నమ్ముకొనడం. ఒక బిడ్డ తన తలిదండ్రులను విశ్వసింప నేర్చుకొననట్టయితే, మరి ఎవరిని నమ్మడానికైనా తనకుండే సామర్థ్యం తీవ్రంగా పాడైపోతుంది. ... మానవ సమాజంలో పిల్లలు తమ తలిదండ్రులకు విధేయులై యుండాలనే దానికంటె లోనికి కట్టబడిన అవసరత మరి ఎక్కువ విదితమైయింది ఏదీ లేదు.

తన పిల్లల అవసరతలను తీర్చే బాధ్యతను లక్ష్యపెట్టని తలిదండ్రులు ఎలా కాపుదల లేనివారో తమ తలిదండ్రులకు లోబడే బాధ్యతలేని పిల్లలు కూడ ఆలాటి కాపుదల

లేనివారేయని Kast సూచించాడు. “ఎవడైనా ఎవనికైనా ఎందుకు లోబడాలి?” అనే ప్రశ్నను అతడు లేవనెత్తాడు. మరియు దానికి అతడు ఈ జవాబునిచ్చాడు:

> సమాజము సహకారముతో కూడిన మానవ ప్రయాసయైయుంది. అధికారము యొక్క న్యాయమైన వరుసలో యితరులతో సమ్మతించి ఒకడు గౌరవించకుండ సమాజం ఎలా పనిచేస్తుంది? ఒకానొక సమాజంలో, పిల్లలు తమ తలిదండ్రులకు అవిధేయులైయుండడం కామన్‌గా జరుగుతున్నప్పుడు, చరిత్ర కారులందరు తమ పెన్సిళ్లు అట్టలు తీసికొని సమాజపు క్షీణతయు దాని పతనాన్ని వ్రాయనారంభిస్తారు.[14]

దేవుడు ఇశ్రాయేలీయులకు అనుగ్రహించిన ధర్మశాస్త్రమందు సమాజం మీద అవిధేయులైన పిల్లల యొక్క ప్రభావం దిగ్భ్రమ కలిగించేలా వెలిబుచ్చబడింది:

> ఒకని కుమారుడు మొండివాడై తిరుగబడి తండ్రిమాటగాని తల్లిమాటగాని వినకయుండి, వారు అతని శిక్షించిన తరువాతయును అతడు వారికి విధేయుడు కాకపోయిన యెడల అతని తలిదండ్రులు అతని పట్టుకొని ఊరి గవినియొద్ద కూర్చుండు పెద్దలయొద్దకు అతని తీసికొని వచ్చి – “మా కుమారుడైన వీడు మొండివాడై తిరుగబడియున్నాడు; మా మాట వినక తిండిబోతును త్రాగుబోతును ఆయెనని ఊరి పెద్దలతో చెప్పవలెను.” అప్పుడు ఊరి ప్రజలందరు రాళ్లతో అతని చావగొట్టవలెను; అట్లు ఆ చెడుతనమును నీ మధ్యనుండి పరిహరించుదువు. అప్పుడు ఇశ్రాయేలీయు లందరు విని భయపడుదురు (ద్వితీయోపదేశకాండము 21:18-21).

పిల్లలు తమ తలిదండ్రులకు లోబడకపోయినట్టయితే, (మనం దేని క్రింద ఉన్నామో ఆ) క్రొత్త నిబంధన వారిని చంపుడని ఉపదేశించలేదు, కాని పాత నిబంధన ఆజ్ఞ చాలా స్పష్టంగా ఉంది – తలిదండ్రులకు పిల్లలు విధేయులైయుండాలనే దాని ప్రాముఖ్యత గుర్తు చేయబడింది.

తలిదండ్రులు ఎల్లవేళలా రైటు కాదు, కాని వారు తమ పిల్లల విషయమై అక్కరగల వారైయుంటే, వారు తప్పు అయ్యేదానికంటే ఎక్కువ తరచుగా రైటు అయ్యుంటారు. నవ యువకులారా, మిమ్మును గూర్చి చాలినంతగా లక్ష్యపెట్టే తలిదండ్రులు మీమీద కట్టుబాట్లు విధించేవారైయున్నట్టయితే, ఆలాటి తలిదండ్రులకొరకు దేవుని స్తుతించండి!

మన తలిదండ్రులకు విధేయతను మనం రుణపడియున్నాం.

## మన గ్రహింపు

నేను ప్రస్తావించే తరువాత “రుణము” అభినందన, మర్యాద, మరియు విధేయతలతో సన్నిహితంగా కలుపబడేదైయుంది; అయితే అవి వేరుగా చర్చించడానికి చాలినంత ప్రాముఖ్యము గలవైయున్నాయి. జాబితాలో తరువాతది “గ్రహింపు.” మనకు ఎంతటి అనుతాపకరముగల గ్రహింపు సాధ్యమౌతుందో అంత మనం మన తలిదండ్రులకు రుణపడియున్నాం.

మన ముందటి పాఠంలో, భర్తలు భార్యలతో “జ్ఞానము చొప్పున (గ్రహింపుతో)”

కాపురము చేయుడని హెచ్చరింపబడ్డారు (1 పేతురు 3:7). కుటుంబంలోని ఏ బాంధవ్యానికైనా యిది చెడ్డ సలహా ఏమీ కాదు. ఒకరినొకరు అర్థం చేసికొనడానికి ప్రయత్నం చేయాలి.

"నా తలిదండ్రులు నన్ను అర్థం చేసుకోరు" అని (టీన్ ఏజర్స్) నవ యువకుల అరుపును నేను విన్నాను. ఇలా అర్థం చేసికొనడం యిరువైపుల పని చేస్తుందన్న విషయం ఈ యువకులలో అనేకులు ఎరుగనట్టున్నారు. నీవు టీన్ ఏజర్‌వైతే, గ్రహింపులోని అతి గొప్ప లోపం నీ పక్షముననే ఉండవచ్చునని నీ వెప్పుడైనా ఆలోచించియుంటావా? తలిదండ్రులు సహితం ఒకప్పుడు యువకులే గదా! టీన్ ఏజరై (నవ యువకులై) యుండడం పెద్దవారైయుండడమనే అనుభవాలు రెండు వారికుంటాయి. నీ ఆలోచనా దృష్టితో నీ తండ్రియు తల్లియు చూడాలని నీవు కోరవచ్చు గాని వారి ఆలోచనా దృష్టిని నీవు ఎంతసేపు ఆలోచించియుంటావు?

నేడు టీనేజరైయుండడం చాలా కష్టమని ఎవరైనా అనవచ్చు - అది నిజమే. టీనేజరుని పెంచడం కూడ కష్టమే. నవ యువకుడా, (టీనేజర్) నీ తలిదండ్రులకు వయస్సు మళ్లుతుందని ఎక్కువ అలసటకు లోనౌతారని నీవు ఎప్పుడైనా ఆలోచించావా? వ్యాపార లోకంలో గుండా వెళ్లడంలోని సంకటాన్ని నీవెప్పుడైనా ఆలోచించావా? నేటి ఆర్థిక పరిస్థితుల్లో అనుదినపు "జమాఖర్చులు" ఎంత కష్టంగా నడుస్తున్నవో ఆలోచించి ఉంటావా? జీవిత వయో మార్పుల గుండా మీ తల్లి వెళ్లనారంభించిందని, లేదా మీ తండ్రి "మధ్య వయస్సు సమస్యలను" ఎదుర్కొంటున్నాడని నీవు ఎరిగావా?

## మన సహకారము

ఎంత సహకారం యివ్వగలమో అంత సహకారం మనం మన తలిదండ్రులకు రుణపడియున్నాం. తలిదండ్రులకు భయంకరమైన బాధ్యతలుంటాయి. మొదటి తిమోతి 5:8 యిలా అంటుంది, "ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపకపోయినయెడల వాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును" ఎఫెసీయులకు 6:4లో "ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను" తమ పిల్లలను పెంచాలని తండ్రులు ఆజ్ఞాపించబడ్డారు. ఆత్మసంబంధంగాను, భౌతికంగాను తమ కుటుంబ అవసరతలు తీర్చే భారం, బాధ్యత తండ్రుల మీద ఉంది. ఒకనాడు వారు తమ గృహ నిర్వాహకత్వం విషయంలో లెక్క చెప్పవలసినవారైయుంటారు (1 కొరింథీయులకు 4:2). భారభరితమైన వారి పనిని ఎంత సులభంగా చేయగలమో అంత సులభం చేయవలసియుంది.

భౌతిక సంరక్షణకు సంబంధించిన బాధ్యత విషయంలో, మనం కావాలని కోరుకునేవన్ని లేనప్పుడు మనం ఫిర్యాదు చేయకూడదు. ఆత్మసంబంధంగా మన అవసరతలు తీర్చవలసినదానికి సంబంధించి, మనం సహకరించుతుండాలి. "ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను" పెంచ ప్రయత్నించినప్పుడు,[15] ఉపదేశింపబడేలా ఉందాం. జ్ఞాని యిలా రాశాడు, "నా కుమారుడా, నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము నీ తల్లి

చెప్పు బోధను త్రోసివేయకుము. అని నీ తలకు సొగసైన మాలికయు నీ కంఠమునకు హారమునైయుండును" (సామెతలు 1:8, 9). అతడు యింకా కూడ అన్నాడు,

> నా కుమారుడా, నీ తండ్రి ఆజ్ఞను గైకొనుము నీ తల్లి ఉపదేశమును త్రోసివేయకుము. వాటిని ఎల్లప్పుడు నీ హృదయమునందు ధరించుకొనుము. నీ మెడచుట్టు వాటిని కట్టుకొనుము. నీవు త్రోవను వెళ్లునప్పుడు అది నిన్ను నడిపించును నీవు పండుకొనునప్పుడు అది నిన్ను కాపాడును. నీవు మేలుకొనునప్పుడు అది నీతో ముచ్చటించును (సామెతలు 6:20–22).

నీ తలిదండ్రుల ఉపదేశము ఆభరణాలకు పోల్చడంలో, నీవు వారి ఉపదేశాన్ని వెంటాడడంవలన రమ్యమైన జీవితం ఉంటుందని కంటికి కట్టినట్టు చెప్పబడింది.[16]

సందేశం స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను అనేక లేఖన భాగాలు నొక్కి చెప్పుతాయి: "నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము నా వాక్యములకు నీ చెవి యొగ్గుము" (సామెతలు 4:20); "ఉపదేశమును విడిచిపెట్టక దాని గట్టిగా పట్టుకొనుము అది నీకు జీవము గనుక దాని పొందియుండుము" (సామెతలు 4:13). నవ యువకా, (టీనేజర్) ఏది సరియైనదో దాన్ని నీ తలిదండ్రులు నీకు ఉపదేశింప ప్రయత్నిస్తున్నట్టయితే, దేవుని స్తుతించు.

జనవరి 27, 1967లో కోప్ కెన్నడి వద్ద *అపోల్లో 1* పేలిపోయినప్పుడు, చనిపోయిన ముగ్గురు ఆస్ట్రోనాట్స్‌లో Edward H. White ఒకడు. అంతకు ముందు అతడు తన తలిదండ్రులను గూర్చి యిలా అన్నాడు:

> నేను బాలుడనుగా ఉన్నప్పుడు, విశ్వాసమందు నాకు సజీవమైన అభిలాష అనేకమంది యువకులకంటె (బాలురకంటే) ఎక్కువయున్నట్టు నేను అనుకోను. నేను అర్థం చేసికోగలిగిన మాటల్లో ఎలా నాకు అందించాలో ఎరిగిన తలిదండ్రులను కలిగియున్నాను. నా సహోదరుడు జిమ్ నా సహోదరి జోన్ నేను మతమనే ప్రశ్నమీద మా తలిదండ్రులు ఎక్కువ నిలిచారనేదాన్ని ఎన్నడు సందేహించినవారం కాము. మా యింట బైబిలు షెల్ఫ్‌లో కూర్చుండే గ్రంథం కాదు; అది ఎక్కడ ఉపయోగించబడగలదో అది అక్కడ ఉంటుంది. చర్చ్ అనేది సీజన్‌లో పోయేదికాదు. సోమవారం బట్టలు ఉదుకుకొనడం ఎలాగో ఆదివారం సంఘానికి పోవడం జీవితానికి అంత లయబద్ధంగా ఉంటుంది.[17]

మన తలిదండ్రులు "ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను" మనలను పెంచవలసిన వారైయున్నారు." మరల, మనం సహకరించవలసినవారమైయున్నాం. "మూఢుడు తన తండ్రి చేయు శిక్షను తిరస్కరించును గద్దింపునకు లోబడువాడు బుద్ధిమంతుడగును" (సామెతలు 15:5; 12:1 కూడ చూడు). నా తలిదండ్రులు నన్ను శిక్షించినప్పుడు, అది వారు నన్ను ప్రేమించినందునను, బలమైన క్రైస్తవునిగా ఎదగాలని నన్ను కోరినందునను అలా చేశారు.

"**ప్రభువు** తాను ప్రేమించువానిని శిక్షించునని" హెబ్రీ గ్రంథ రచయిత అన్నాడు (12:6ఎ). అటు తరువాత ఆయన పరలోకపు తండ్రికిని భూసంబంధమైన తండ్రులకును సమాంతరాన్ని లాగాడు: "మరియు శరీర సంబంధులైన తండ్రులు మనకు శిక్షకులై

యుండిరి. వారియందు భయభక్తులు కలిగియుంటిమి" (9ఎ వ.). తరువాత, ఆయన క్రమశిక్షణమీద సాధారణమైన అభిప్రాయాన్ని తెలిపాడు "మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు [పిల్లలును, నవ యువకులును "ఆమేన్" అనడం దాదాపుగా నేను వినగలను]; అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును" (11 వ.).

నవ యువకులారా, మిమ్మును క్రమశిక్షణలో పెట్టునంతగా మీ తలిదండ్రులు మిమ్ము లక్ష్యపెట్టువారైయుంటే, దానికొరకును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. మనము మన తలిదండ్రులకు మన సహకారాన్ని రుణపడియున్నాం.

## మన అతి శ్రేష్ఠమైనది

లోకములో మన తలిదండ్రులకు అతి శ్రేష్ఠమైన కుమారులం కుమార్తెలమై ఉండడానికి రుణపడియున్నాం. మన తలిదండ్రులకు ముఖ స్తుతి సేవను ఎంతగా అందించినప్పటికి, మనం సరిగా జీవించకపోతే, మనం గౌరవించినవారమైయుండం. యాకోబు కుమారులు సరిగా ప్రవర్తించనప్పుడు, "... మీరు నన్ను బాధపెట్టి యీ దేశ నివాసులైన కనానీయులలోను పెరిజ్జీయులలోను అసహ్యునిగా చేసితిరి" అని అన్నాడు (ఆదికాండము 34:30; KJV). ఏశావు యొక్క చెడ్డ వివాహములతో "ఇస్సాకునకును రిబ్కాకును మనోవేదన కలుగ జేసిరి" (ఆదికాండము 26:35; 27:46 కూడ చూడు). గతంలో మనం ద్వితీయోపదేశకాండము 21 కోట్ చేశాం. "– మా కుమారుడైన వీడు మొండివాడై తిరుగబడియున్నాడు; మా మాట వినక తిండిబోతును త్రాగుబోతును ఆయెనని" అన్న తలిదండ్రుల స్వరాల్లో ఉన్న బాధను నీవు వినలేవా (ద్వితీయోపదేశ కాండము 21:20బి)?

మన తలిదండ్రులకు మనం యిచ్చే గొప్ప అభినందన క్రైస్తవుడు – నిజమైన క్రైస్తవుడు కావడం – వ్యక్తిగతమైన విశ్వాసపు దృఢ నమ్మకం – అటు తరువాత నీకు చేతనైనంత శ్రేష్ఠంగా క్రైస్తవ జీవితాన్ని జీవించడం ఎంత శ్రేష్ఠంగా ఉండ వీలౌతుందో యువకులుగా అంత శ్రేష్ఠంగా మనం ఉండాలి. "బాలుడు సహితము తన నడవడి శుద్ధమైనదో కాదో ... తన చేష్టవలన తెలియజేయును" (సామెతలు 20:11ఎ; KJV). మనం పెద్దవారమైనప్పుడు మనకు చేతనైనంత శ్రేష్ఠులంగా ఉండాలి. మన తలిదండ్రులు చనిపోయినా సరే మనకు చేతనైనంత శ్రేష్ఠంగా ఉండాలి; వారి జ్ఞాపకం విషయంలో నమ్మకమైనవారంగా ఉండాలి. మన తలిదండ్రులు క్రైస్తవులు కాకపోయినా మనకు చేతనైనంత శ్రేష్ఠమైనవారమైయుండాలి. వారు యింకా సజీవులుగా ఉన్నట్టయితే, మన మాదిరి ద్వారా క్రీస్తులోనికి వారిని రాబట్టబడాలి (1 పేతురు 5:1–4). వారు జీవించి యుండకపోతే, మనం ఏది నిజమని ఎరిగామో దానికి నమ్మకంగా ఉండడం ద్వారా వారిని శ్లాఘిస్తాం.

మనం ఎంత శ్రేష్ఠంగా ఉండగలమో అదంతా మనం మన తలిదండ్రులకు రుణపడియున్నాం.

## ఎడతెగకుండే మన ప్రేమ

వారి జీవిత పర్యంతము, చివరిగా, ఎడతెగకుండే మన ప్రేమను మన తలిదండ్రులకు రుణపడియున్నాం. ఈ పాఠంలో నేను తెలిపిన కొన్ని వాస్తవాలు ప్రాథమికంగా యింట నివసిస్తున్న (ప్రత్యేకించి నవ యువకులకు) వర్తిస్తాయి, కాని ఈ ఉపదేశాల్లో ఎక్కువ భాగం మన జీవిత కాలమంతటికి వర్తిస్తుంది. మనం జీవించినంత కాలం మనం మన తలిదండ్రులకు మన అభినందన, మన గౌరవం, కరుకుగల గ్రహింపు, కుమారులు కుమార్తెలుగా మనమెంత శ్రేష్ఠంగా ఉండగలమో అదంతా రుణపడియున్నాం.

చివరి చర్చ ప్రాథమికంగా పెద్దవారైనవారికి సంబంధించింది. వారు జీవించినంత కాలము మనం తలిదండ్రులకు మన ప్రేమను అక్కరను కనుపరచుతునే ఉండాలి. అవి మన మాటలతో చేయాలి – ముఖాముఖిగా పలికిన పలుకులలో, టెలిఫోను ద్వారా పలికిన మాటలలో, ఉత్తరం ద్వారా వ్రాసిన మాటల్లో వ్యక్తపరచుతూ ఉండాలి. ఇది మనం క్రియారూపంలో కూడ చేయాలి.

మన తలిదండ్రులు ముసలివారైనప్పుడు ఈ ప్రేమలో ఒక భాగం వారిని శ్రద్ధగా చూచుటలో. ముందుగా 1 తిమోతి 5:8ని సూచించాను: "అయితే ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని సంరక్షింపక పోయినయెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడైయుండును." ఆ లేఖన భాగాన్ని నేను తలిదండ్రులకు వర్తింపజేశాను – ఆలాటి సాధారణమైన వర్తింపు చేయవచ్చునని నేను నమ్ముతున్నా – అయితే దాని అసలైన సందర్భంలో వయస్సు వచ్చిన పిల్లలు వృద్ధులైన తమ తలిదండ్రులను సంరక్షించాలని చెప్పింది.[18]

ప్రభువైన యేసు బోధించే ఒక సందర్భంలో, కొందరు పరిసయ్యులును, శాస్త్రులును ఆయన యొద్దకు వచ్చి, "(ఆయన శిష్యులు) వారెందునిమిత్తము పెద్దల పారంపర్యములను అతిక్రమించుచున్నారని అడిగిరి" (మత్తయి 15:2బి). యేసు వారికి ఈ తీవ్రమైన జవాబునిచ్చారు:

> అందుకాయన – మీరును మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు? "– తలిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు" దేవుడు సెలవిచ్చెను. "మీరైతే – ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి – 'నావలన నీకేది ప్రయోజన మగునో అది దేవార్పితమని' చెప్పినయెడల అతడు తన తండ్రినైనను తల్లినైనను ఘనపరచనక్కరలేదని చెప్పుచున్నారు." మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు. వేషధారులారా, ... (3–7 వచనాలు).

"ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి నావలన నీకు ప్రయోజనమగునది ఏదో అది కొర్బాను" అని చెప్పితే తలిదండ్రులపట్ల అతని బాధ్యతను తప్పించుకోవచ్చునని శాస్త్రులు, పరిసయ్యులు తలంచారు (మార్కు 7:11బి). కొర్బాను అంటే "దేవార్పితము" అని *corban* అనేది హెబ్రీ పదం "సమీపమునకు తెచ్చినది" అని అర్థం; అది అర్పణకు సంబంధించిందిగా ఉపయోగింపబడింది. ఆలయ ధనాగారాన్ని *corbanas* అని పిలిచేవారు.[19]

> [కొర్బాను] అనే మాట ఉపయోగించడంవలన మతపరమైన ప్రతిజ్ఞలో, బాధ్యతా రహితుడైన యూదుడు లాంచనంగా దేవునికి సమర్పించుకోవచ్చు. (అంటే, దేవాలయానికి) లేకుంటే వాని సంపాదన తన తలిదండ్రుల పోషణకు యియ్యబడవలసి ఉంటుంది. ఏదియెలాగున్నా, ఆ డబ్బు తప్పనిసరిగా మత కార్యకలాపాలకే వాడనవసరం లేదు. కొర్బాను మంత్రము ధర్మశాస్త్రంలో వర్ణింపబడినట్టు తలిదండ్రుల పట్ల పిల్లల తేటైన బాధ్యతను కేవలం మోసంతో తొలిగించే సాధనమే. యోచన లేకుండా ఉచ్చరించినా కొర్బాను అనే ఒట్టు బంధించుతుందని ధర్మశాస్త్రోపదేశకులు అంటారు.[20]

ఆ మానవ పారంపర్యాన్ని ప్రభువైన క్రీస్తు ఖండించారు. ఎందుకంటే వారి వృద్ధాప్యంలో వారి అక్కరలను గూర్చి పట్టించుకోలేకపోతే, ఒక వ్యక్తి తన తలిదండ్రులను "సన్మానించినట్టు" కాదు. Batsell Barrett Baxter యిలా రాశాడు,

> ఎంతగా సంఘానికి వెళ్లినా, సంఘానికి ఆర్థికంగా సపోర్టు చేసినా, ఎంతటి క్రమమైన సన్మార్గమైనా ఒకడు తన తలిదండ్రులను సన్మానించడానికి సాటికావు.
>
> వికాస యుగంగా మనం భావించేదాని విషాదకరమైన విషయాల్లో ఒకటేమంటే ఈ సమాజంలో మన తలిదండ్రులను మనం మరచిపోయి అలక్ష్యం చేసే విధానమే. వైద్య విజ్ఞాన శాస్త్రము జీవిత కాల ప్రమాణాన్ని పెంచింది, 65 సంవత్సరాలు మించి బ్రదికేవారి సంఖ్య పెదుగుతుంది. కాని అలక్ష్యపెట్టబడి, మరువబడి, పట్టించుకోని పెద్దవారి మానవ మనస్సును వైద్య విజ్ఞానం తీర్చలేదు. యేసు క్రీస్తుతో మనకుండే బాంధవ్యంచే మన మనస్సాక్షి మేల్కొల్పబడునది ఈ మానవ సమస్యకు పరిష్కారమై యుంటుంది.[21]

## ముగింపు

తన తండ్రిని దోచుకునేవాని భయంకరమైన పాపాన్ని సామెతలు 28:24 మాట్లాడుతుంది. ఆలాటి హీనమైన నేరం విషయంలో మనమెన్నడు దోషులము కామని మనమంటాం – అయితే మనం ఏమి రుణపడియున్నామో వాటిని మనం మన తలిదండ్రులకు యివ్వకపోతే ఏమౌతుంది? మన అభినందన, మన మర్యాద, మన విధేయత, దయగలిగి వారిని అర్థం చేసికొనడం, మన సహకారం యియ్యకపోతే ఏమౌతుంది? మనం ఉండగలిగినంత శ్రేష్ఠమైన బిడ్డలుగా ఉండకపోతే ఏమౌతుంది? వారి జీవిత కాలమంతటిలో ప్రేమ అక్కరలను కొనసాగింపకపోతే ఏమౌతుంది? బంగారుకంటెను ఎంతో ఎక్కువ ప్రశస్తమైనదాన్ని మనం వారియొద్దనుండి దొంగిలించ లేదా?

ఈ వరుస పాఠాలను మనం ప్రార్థనతో ముగించుదాం:

> *దేవా, వివాహము, గృహము అనేవాటిని ఏర్పరచిన మీ జ్ఞానమునుబట్టి మిమ్మును స్తుతించుతున్నాం. ఇవి మా జీవితాల్లో ఉన్న దీవెనను బట్టి మీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. మేము ఏలాటి భర్తలుగా, తండ్రులుగా, భార్యలుగా, తల్లులుగా, మరియు పిల్లలుగా ఉండవలెనో ఆలాటివారుగా ఉండ మాకు సహాయం చేయండి. మా బుద్ధిహీనతలో, జ్ఞానముకొరకు*

మేము మీమీద ఆధారపడుతున్నాం. మా అసహనములో, సహనముకొరకు మేము మీమీద ఆధారపడతాం. మా బలహీనతలో బలముకొరకు మీమీద ఆనుకొంటాం. మీరు మా గృహములన్నిటిలో మహిమపరచబడుదురు గాక, యేసు ప్రశస్తమైన నామములో ఆమేన్.[22]

సూచనలు

[1]"తండ్రికి రుణపడిన ఏడు విషయాలు" లేక "తల్లికి రుణపడిన ఏడు విషయాలు" అని నేను ప్రసంగిస్తాను. [2]ఇంటిలో ఉన్న పిల్లలు, తలిదండ్రుల అధికారం క్రింద ఉన్న పిల్లల విషయమై ప్రాథమికంగా నొక్కి చెప్పాను. చివరి పాఠంలో, ప్రతి వయస్సులో ఉన్న పిల్లలకు సాధారణమైన వర్తింపు చేశాను. [3]కొందరు తలిదండ్రులు పిల్లలను ప్రేమించరు. వారిమీద శ్రద్ధ వహించరు. కాని ఇది నియమానికి మినహాయింపు మాత్రమే. మీ శ్రోతల్లో చాలామంది అందరూ కాకపోయినా, వారి పిల్లలకు వారు ఎంత చేయగలరో అంతా చేస్తారు. [4]U.S.కు బయట ఈ పాఠాన్ని ఉపయోగిస్తే, ఆ శ్రోతలకు తగినటువంటి వివరణలను ఇవ్వవచ్చు. ఉదాహరణకి మీరెక్కడ బోధిస్తున్నారో అక్కడి తలిదండ్రులు పిల్లలకు వారు పుట్టినప్పటికంటె ఎంత మంచి ప్రపంచాన్నిచ్చారో అనేక నిదర్శనాలను వారికి చూపవచ్చు. [5]Quoted by Batsell Barrett Baxter, *Christ and Your Home* (Abilene, Tex.: Herald of Truth, 1974), 35-36. [6]మనలో ప్రతి ఒక్కరికి విలువ ఉంది అని చెప్పడానికి మహా గొప్ప రుజువు దేవుడు మనలను ప్రేమించి తన కుమారుని మనకు అనుగ్రహించడమే అంటే, మనలను అభినందించే నరుడు ఎవడైనా ఉన్నా లేకపోయినా మనకు విలువ ఉంది. అయినా ఒకరికొకరు అభినందన తెలుపుకోవాలని బైబిలు బోధిస్తుంది. (ఉదాహరణకు, ఎఫెసీయులకు 1:16; 1 థెస్సలొనీకయులకు 5:12 చూడు.) [7]KJVలో "fear" అని ఉంది. "Fear" అంటే ఈ సందర్భంలో "గాఢమైన గౌరవం, reverence." [8]KJVలో "setteth light by" అని ఉంది – అంటే, "అల్పంగా చూడడం" అని. [9]తన తండ్రి మత్తుడైయున్న స్థితిని హాము ఏదో ఒక విధంగా తేలిక చేసినట్టు మూల వాక్యం గుప్తం చేస్తుంది. [10]Eleanor Roosevelt U.Sకు 32వ ప్రెసిడెంటైన Franklin D. Roosevelt (1933-45) భార్య.

[11]Quoted by Baxter, 33. [12]Ibid. [13]Ibid. [14]Ibid., 35. [15]పిల్లలకు ఉపదేశించే ప్రాథమిక బాధ్యత తండ్రులుది, తల్లులు ఆ పనిలో చేతులు కలపాలి. [16]వారి ఉపదేశం దేవుని వాక్యాన్ననుసరించినదని అంచనా వేస్తుంది. ఉపదేశాలన్నీ వాక్యంతో పరీక్షించబడాలన్న నిజాన్ని నీవీ పాఠంలో చేర్చాలనుకోవచ్చు. [17]Quoted in Baxter, 38. [18]వృద్ధులైన తమ బంధువులను ఎదిగిన పిల్లలు సంరక్షించడాన్ని గూర్చి ఈ లేఖనం మాట్లాడుతుంది. [19]మత్తయి 27:6లో *Corbanas* అనేది "కానుక పెట్టె" అని తర్జుమా చేయబడింది. [20] Kenneth L. Barker, gen. ed., *The NIV Study Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1507.

[21]Baxter, 37-38. [22]ఈ పాఠాన్ని ప్రసంగంగా వాడితే, "దేవుడు కోరిన గృహంలోని" 7వ ఫుట్‌నోట్‌లో ఉన్న ప్రాథమిక ఆహ్వానాన్ని నీవు వాడ కోరవచ్చు.

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

తండ్రుల దినాన (Father's Day) నేను దీన్ని ఉపయోగించాను. ఈ ఏడు ప్రధాన ఆలోచనలు చాక్ బోర్డుమీద వ్రాయవచ్చు, చార్టులో వేయవచ్చు. మీరొక్కొక్క "రుణానికి" కీవర్డ్ కార్డును ఉపయోగించి దానిని (ప్లాష్) మీద పెట్టవచ్చు.